‘ఆదర్శ’ం పిలుస్తోంది..!

- ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం
- ఇంగ్లిష్ మీడియంలోనే బోధన
- ఇటీవల పదిలో వందశాతం, ఇంటర్ ఫలితాల్లో 96 శాతం ఉత్తీర్ణత నమోదు
- సద్వినియోగం చేసుకోవాలంటున్న ఉపాధ్యాయులు



కుంటాలలోని ఆదర్శ పాఠశాల

కుంటాల: గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆదర్శ పాఠశాలలకు శ్రీకారం చుట్టింది. విద్యార్థులకు పౌష్టికాహారంతోపాటు మెరుగైన సౌకర్యాలు అందిస్తుండటంతో వీటికి ఆదరణ పెరిగింది. ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు నాణ్యమైన విద్యను అందించేందుకు వీటిని ఏర్పాటు చేశారు. ఉమ్మడి జిల్లాలో 14 ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేయగా.. నిర్మల్ జిల్లాలో కుంటాలలో ఓ ఆదర్శ పాఠశాలను ఏర్పాటు చేశారు.

ఇటీవల ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

ఇటీవల వెలువడిన పదో తరగతి పరీక్షల ఫలితాల్లో వందశాతం, ఇంటర్ ఫలితాల్లో 96 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఐదుగురు విద్యార్థులకు 10 జీపీఏ సాధించగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, డీఈఓ రవీందర్‌రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాలలు, ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

25 వరకు ఇంటర్‌లో దరఖాస్తులకు ఆహ్వానం..

2023–24 విద్యాసంవత్సరంలో ఆరో తరగతి నుంచి పదో తరగతిలో ప్రవేశం పొందేందుకు ఏప్రిల్ 16న ప్రవేశపరీక్ష నిర్వహించారు. మరోవైపు ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరేందుకు ఎంపీసీ విభాగంలో 40, బైపీసీ విభాగంలో 40, ఎంఈసీ విభాగంలో 40, సీఈసీ భాగంలో40 మొత్తం160 సీట్లను భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టారు. ఈ కోర్సులను ఆంగ్ల మాధ్యమంలోనే విద్యార్థులకు బోధిస్తారు. ఈనెల16 నుంచి ఈనెల 25 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. పదో తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగానే సీట్లను భర్తీ చేస్తారు.

రిజర్వేషన్లు, ప్రతిభ ఆధారంగా సీట్ల భర్తీ..

ఇంటర్‌లో ప్రవేశం పొందే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు, దివ్యాంగులైన విద్యార్థులకు 50 శాతం సీట్లు కేటాయిస్తారు. మరో 50శాతం ఓపెన్ కేటగిరిలో ప్రతిభ కనబర్చిన వారికి కేటాయిస్తారు.

విద్యార్థినులకు వసతి సౌకర్యం..

కళాశాలలో ప్రవేశం పొందిన 100 మంది విద్యార్థినులకు వసతి సౌకర్యం కల్పిస్తారు. రోజు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారు. వీరి ఆలనా పాలన చూసేందుకు కేర్ టేకర్, నర్సును నియమిస్తారు. కళాశాల పక్కనే వసతిగృహం ఏర్పాటు చేశారు.

విద్యార్థులకు వరం..



ప్రతిభ కల్గిన పేద విద్యార్థులకు ఆదర్శ పాఠశాలలో ప్ర వేశం వరం లాంటింది. అనుభవం కల్గిన అధ్యాపకులతో బోధన ఉంటుంది. ఆటలకు కూడా ప్రాధాన్యమిస్తాం. విద్యార్థినులకు వసతి కల్పించాం. ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరే విద్యార్థులు ఈనెల 25లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

– శ్రీనివాస్ ప్రసాద్, ప్రిన్సిపాల్, ఆదర్శ పాఠశాల,కుంటాల

ఏరియాస్పత్రిలో దాహం.. దాహం..!


వెంట తెచ్చుకున్న నీటిని పట్టుకుంటున్న మహిళ


ఏరియాస్పత్రిలో పని చేయని చిల్లర్‌యంత్రం

భైంసాటౌన్: భైంసా ఏరియాస్పత్రిలో తాగునీటి వసతి సక్రమంగా లేకపోవడంతో రోగులు, వారి బంధువులు దాహంతో అ ల్లాడుతున్నారు. ఏరియాస్పత్రిలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్‌ప్లాంట్ పనిచేయడం లేదు. ఆస్పత్రి ఆవరణలో తాగునీటి వసతి ఉన్నా.. చిల్లర్ యంత్రం మూలనపడడంతో పలువురు రోగుల బంధువులు బయటి నుంచి నీటిని తెచ్చుకుంటున్నారు.

భైంసా బస్టాండ్‌లో..

భైంసా ఆర్టీసీ బస్టాండ్‌లో చిల్లర్ యంత్రం ఏర్పాటు చేసి చల్లటి నీటిని అందిస్తున్నారు. అలాగే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రయాణికుల కోసం తాగునీరు అందిస్తున్నారు. బస్టాండ్‌లో ఫ్యాన్లు పని చేయకపోవడంతో ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్నారు.

ఖానాపూర్ బస్టాండ్‌లో నిరుపయోగంగానే కుళాయిలు

ఖానాపూర్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో తాగునీటి కుళాయిలు కొన్నేళ్లుగా నిరుపయోగంగానే ఉంటున్నాయి. ఏటా దాతలు ఏర్పాటు చేస్తున్న చలివేంద్రాలతో ప్రయాణికులు దప్పిక తీర్చుకోవడం ఇక్కడ పరిపాటిగా మారింది. ఈసారి సైతం దాత పల్లికొండ జనార్దన్ చల్లని నీటి కోసం ఫ్రిజ్ ఏర్పాటు చేయడంతో బస్టాండ్‌లో తాగునీటి ఇక్కట్లు తప్పుతున్నాయి. రెండేళ్లుగా బస్టాండ్‌ను సుందరంగా తీర్చిదిద్దుతున్నప్పటికీ తాగునీటి కుళాయిలను వినియోగంలోకి తేకపోవడంపై ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శాశ్వత మరమ్మతులు చేపట్టా లని ప్రజలు కోరుతున్నారు.


నిరుపయోగంగా కుళాయి

‘ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి’

పెంబి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ప్రజలను ఓటు అడిగే హక్కు బీఆర్‌ఎస్‌కే తప్ప వేరే ఏ పార్టీకి లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీలు అధికారంలో ఉన్న రాష్ట్రంలో ఎందుకు సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల శంకర్, వైస్‌ఎంపీపీ గంగారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు పూర్ణచందర్ గౌడ్, సుధాకర్, తానాజీ, సుదర్శన్, మహేందర్, విలాస్, రమేశ్, రాజు, శ్రీను, విక్రమ్‌నాయక్ తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేఖానాయక్

చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

తానూరు: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనిత అన్నారు. శుక్రవారం మండలంలోని బెల్‌తరోడా సెక్టార్‌లో ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లకు నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలతో తయారు చేసిన వంటకాలను వడ్డించి అవగాహన కల్పించారు. సర్పంచ్ సాయినాథ్, ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.

కుభీర్: చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం వలన రక్తపోటు, క్యాన్సర్ వంటి రోగాల బారిన పడకుండా ఉంటామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శోభ అన్నారు. శుక్రవారం మండలంలోని సిర్పెల్లి అంగన్‌వాడీ కేంద్రంలో చిరుధాన్యాలైన రాగులు, బొబ్బర్లు, సజ్జలతో ఆహార పదార్థాలు తయారు చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు వందన, సుమన్, సర్పంచ్ బాలాజీ, మోహన్, ఆయాలు ఉన్నారు.


అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ అనిత

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం


ఖానాపూర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద..


భైంసా తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో..

భైంసాటౌన్/లక్ష్మణచాంద/లోకేశ్వరం/కుంటాల/సారంగపూర్/ఖానాపూర్/కడెం: వీఆర్‌ఏలకు పే స్కేల్ అమలుతోపాటు ఇతర సమస్యలు పరిష్కరిస్తామని రాష్ట్ర కేబినేట్ నిర్ణయించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రాల్లోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణల్లో వీఆర్‌ఏలు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.


లక్ష్మణచాందలో క్షీరాభిషేకం చేస్తున్న వీఆర్‌ఏలు


కడెంలో క్షీరాభిషేకం చేస్తున్న వీఆర్‌ఏలు


సారంగపూర్‌లో..

నేడు విద్యుత్ సరఫరా బంద్

లక్ష్మణచాంద: సాధారణ మరమ్మతుల నేపథ్యంలో మండలంలోని చింతల్‌చాంద సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ మహేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు సర్వసభ్య సమావేశం

సారంగపూర్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఉదయం 11గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామని ఎంపీపీ మహిపాల్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

రేపు విగ్రహ ప్రతిష్ఠాపన

ముధోల్: మండల కేంద్రంలో ఇటీవల నిర్మించిన మార్కండేయస్వామి ఆలయంలో ఆదివారం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పద్మశాలీ సంఘం ముధోల్ తాలూక ఇన్‌చార్జి జి.శ్యాంసుందర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11:20 గంటలకు నిర్వహించే పూజా కార్యక్రమానికి ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి హాజరు అవుతారని పేర్కొన్నారు.

ఉద్యోగులు, జర్నలిస్టులకు ఉచిత వైద్యం

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా కేంద్రంలోని డాక్టర్స్ లైన్‌లో ‘స్వప్న మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి’లో ఉద్యోగులు, జర్నలిస్టులకు ఉచిత వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయని ఆసుపత్రి వైద్యులు నాలం స్వప్న, శశికాంత్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఎంప్లాయ్ హెల్త్ స్కీం (ఈహెచ్‌ఎస్), పాత్రికేయులకు జర్నలిస్ట్ హెల్త్ స్కీం(జేహెచ్‌ఎస్) ద్వారా ఉచిత వైద్యం అందించనున్నట్లు పేర్కొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

నిర్మల్: జిల్లా కేంద్రంలోని డాక్టర్స్ లైన్‌లో ట్రెండ్స్ పక్కన ఐస్ కంటి దవాఖానాలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఫరాన్ ఓ ప్రకటనలో తెలిపారు. కంటి వైద్యసహాయకుడి ఆధ్వర్యంలో ఈ నెలాఖరు వరకు పరీక్షలు చేస్తామని పేర్కొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

దస్తురాబాద్: పేదింటి మహిళలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళ సమ్మాన్ సేవింగ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ ఎస్‌ఓ శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం మండలంలోని భూత్కూర్‌లో పోస్టల్‌శాఖ ఆధ్వర్యంలో మహిళలకు సమ్మాన్ సేవింగ్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ అంజలి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ప్రభుత్వ కళాశాలలో చేరాలని ప్రచారం


ప్రచారం చేస్తున్న అధ్యాపకులు

కుభీర్: నాణ్యమైన విద్య అందిస్తున్న తమ కళాశాలలో చేరాలని కుభీర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు శుక్రవారం మండలంలోని గొడ్సర, పాంగ్ర గ్రామాల్లో ప్రచారం చేశారు. ఇటీవల పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ప్రభుత్వ కళాశాలలోని సౌకర్యాలను వివరించారు. అధ్యాపకులు సంపత్, విజయ్‌భాస్కర్, నర్సయ్య, హనుమంత్‌రావ్, లింగయ్య, శివరాజు తదితరులు ఉన్నారు.

వెదజల్లే విధానంతో లాభాలు

పెంబి: వరి వెదజల్లే విధానంతో ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతాయని ఏఈవో రాజ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో నర్రదేవేందర్‌రెడ్డి వెదజల్లే పద్ధతిలో సాగు చేసిన పొలాన్ని శుక్రవారం ఏఈవో పరిశీలించి మాట్లాడారు. ఎకరాకు సుమారు రూ.6వేల నుంచి రూ.ఏడు వేల వరకు ఖర్చు తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో ఏఈవో గంగాజల, పెంబి గ్రామస్తులు పాల్గొన్నారు.

పూడికతీత పనులు పరిశీలన


పనులు పరిశీలిస్తున్న చైర్మన్ ఈశ్వర్

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని రాంరావు బాగ్‌లోని జౌళినాలా పూడికతీత పనులను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో పట్టణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా మురుగు కాల్వల్లో పూడికతీత పనులు చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. వారి వెంట కౌన్సిలర్లు, సిబ్బంది ఉన్నారు.

‘సదర్మాట్ రైతులకు అన్యాయం’

ఖానాపూర్: ఖానాపూర్, కడెం మండలాల పరిధిలోని సదర్మాట్ ఆయకట్టు రైతాంగానికి ప్రభుత్వం అన్యాయం చేస్తోందని బీజేపీ నాయకురాలు, పెంబి జెడ్పీటీసీ జానుబాయి అన్నారు. శుక్రవారం మండలంలోని మేడంపల్లిలో సదర్మాట్‌ను సందర్శించారు. ఖానాపూర్ మండలంలో చేపట్టే బ్యారేజీ నిర్మాణాన్ని మంత్రి ఐకేరెడ్డి నిర్మల్‌కు తరలించుకుపోయి ఈ ప్రాంతానికి అన్యాయం చేస్తున్నారన్నారు. అనంతరం మేడంపల్లిలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వారి వెంట బీజేపీ నాయకులు తిరుమలగిరి, ఉపేందర్ ఉన్నారు.

‘ముధోల్ ఆస్పత్రిలో వసతులు కల్పించండి’


సీఎండీకి విన్నవిస్తున్న రమాదేవి

భైంసాటౌన్: నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగుల కోసం పడకలు, ఇతర మౌలిక వసతులు కల్పించాలని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు, ఎడ్‌సీల్(ఎడ్యుకేషన్ డైరెక్టర్ కౌన్సిల్ ఇండియా లి.) డైరెక్టర్ డాక్టర్ పి.రమాదేవి కోరారు. ఈ మేరకు శుక్రవారం ఢిల్లీలో జరిగిన ఎడ్‌సీల్ బోర్డు సమావేశంలో సంస్థ సీఎండీ మనోజ్‌కుమార్‌కు విన్నవించారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారని.. వచ్చే నెలలో ఆస్పత్రిని పరిశీలిస్తానని చెప్పినట్లు రమాదేవి తె లిపారు. బీజేపీ పట్టణాధ్యక్షులు మల్లేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు భూషన్ ఉన్నారు.

ధాన్యం కోత విధించొద్దు

సోన్: కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన పంటలో కోత విధించొద్దని బీజేపీ మండలాధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీజేపీ నాయకులు సందర్శించి మాట్లాడారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా వెంటవెంటనే ధాన్యం తూకం వేయాలని కోరారు. కార్యక్రమంలో దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, మండల కార్యదర్శులు అశోక్, రవి, గిరిజన మోర్చా అధ్యక్షుడు సుంకరి ముత్యం, ఉపాధ్యక్షుడు సంతోశ్, మక్కన్న తదితరులు పాల్గొన్నారు.

అడిగిన వారికి పని కల్పించండి

ముధోల్: జాబుకార్డు ఉండి అడిగిన వారందరికీ ఉపాధి పనులు కల్పించాలని ఎంపీడీవో సురేశ్.. ఈజీఎస్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండలంలోని వడ్తాల్‌లో ఉపాధి పనులను పరిశీలించి మాట్లాడారు. ఎండల్లో పనులు చేయవద్దన్నారు. అనంతరం బోరిగాంలో కంటివెలుగు పరిశీలించి వైద్యసిబ్బందికి సూచనలు చేశారు. ఎంపీవో అమీర్ ఖాన్, ఏపీవో శిరీష, సిబ్బంది ఉన్నారు.

అటెన్షన్ ప్లీజ్.. ప్రమాదకరంగా రోడ్డు



లోకేశ్వరం: మండలంలోని సేవాలాల్ తండా నుంచి నర్సింహనగర్ తండాకు వెళ్లే రోడ్డు మార్గంలో కంకర తేలడంతో రాకపోకలకు ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. పలువురు అదుపుతప్పి కింద పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: రఘువంశీ, పీఆర్ ఏఈ, లోకేశ్వరం, ఫోన్: 95506 07360

నకిలీ విత్తనాలు అమ్మితే లైసెన్స్ రద్దు

దస్తురాబాద్: నకిలీ విత్తనాలు అమ్మితే విత్తన, ఎరువుల దుకాణాల లైసెన్స్‌ల రద్దుతోపాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వ్యవసాయ అధికారిణి సంధ్య హెచ్చరించారు. శుక్రవారం మండలకేంద్రంలోని రైతువేదికలో వ్యవసాయ, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మండలంలోని విత్తన, ఎరువుల దుకాణ నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. వానాకాలం సాగుకు సంబంధించి ప్రభుత్వ అనుమతి ఉన్న ఎరువులు విత్తనాలనే రైతులకు విక్రయించాలన్నారు. అనంతరం మండలంలోని రేవోజీపేటలో ఎరువుల, విత్తన దుకాణాలను వ్యవసాయ అధికారులు తనిఖీ చేసి పలు రికార్డులు పరిశీలించారు. దస్తురాబాద్ ఎస్సై ప్రభాకర్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి తిరుపతి ఫెర్టిలైజర్ దుకాణ యజమానులు పాల్గొన్నారు.


రైతువేదికలో మాట్లాడుతున్న ఏఓ సంధ్య

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కుంటాల: గ్రామాల్లో సీజనల్ వ్యాధులు బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేకాధికారి మసార్‌రావు పేర్కొన్నారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని అందకూర్, కల్లూర్ గ్రామాల్లో సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పారిశుధ్య పనులతోపాటు నర్సరీ, అంగన్‌వాడీ, కంటివెలుగు, ఉపాధి పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. సర్పంచ్‌లు పద్మాబాయి, దాసరి కిషన్, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, వైద్యురాలు అమృతయాణి, ఏపీవో నవీన్, కార్యదర్శులు రమ్య, శ్రావణ్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

లోకేశ్వరం: రోగాల బారిన పడకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచాలని మండల ప్రత్యేకాధికారి నర్సింహారెడ్డి అన్నారు. డ్రై డే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని భాగాపూర్, రాజూర గ్రామాల్లో పల్లెప్రకృతివనం, సెగ్రిగేషన్ షెడ్లు, మినీ వాటర్‌ట్యాంకులు, కాలనీలు, నర్సరీలను పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఉపాధి పనులకు కూలీల సంఖ్యను పెంచాలని సూచించారు ఎంపీడీవో సల్మాన్‌రాజ్, ఏపీవో జగన్నాథ్, టీఏ రవీందర్, సర్పంచ్ ముత్తగౌడ్, మహేశ్ పాల్గొన్నారు.


కల్లూర్‌లో ర్యాలీలో పాల్గొన్న గ్రామస్తులు

లక్ష్మణచాంద మండలంలో..

లక్ష్మణచాంద: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం డ్రై డే నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యసిబ్బంది పలు కాలనీల్లో తిరుగుతూ నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. అపరిశుభ్ర వాతావరణంతో రోగాల బారిన పడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం సుగుణ, ఆశా కార్యకర్తలు శారద, రత్నమాల తదితరులు పాల్గొన్నారు.

వివాదాస్పద భూమిలో మొక్కల పెంపకం

లోకేశ్వరం: కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామ శివారులోని వివాదాస్పద వడ్తల్ శివారు 123 సర్వేనంబర్ భూమిలో శుక్రవారం హరితహారం మొక్కలు నాటేందుకు ఉపాధి కూలీలతో గుంతలు తీస్తున్నామని ముధోల్ ఎంపీడీవో సురేశ్‌బాబు తెలిపారు. వడ్తల్ శివారులోని 123 సర్వేనంబర్‌లో 4ఎకరాల 20 గుంటల్లో మొక్కలు నాటుతున్నామన్నారు. అబ్దుల్లాపూర్ సర్పంచ్ రమణారెడ్డి, ముధోల్ ఏపీవో శిరీష, కూలీలు ఉన్నారు.


గుంతలు తీస్తున్న ఉపాధి కూలీలు

‘పుచ్చలపల్లి’ ఆశయాలతో ముందుకెళ్దాం

ముధోల్: పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలతో ముందుకెళ్దామని సీపీఎం పార్టీ డివిజన్ కమిటీ సభ్యుడు గైని మురళీమోహన్ అన్నారు. శుక్రవారం మండలంలోని కారేగం గ్రామంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిజాం నియంతృత్వం, దొరల దౌర్జన్యాల నుంచి తెలంగాణ ప్రజలను కాపాడాడని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాలు ప్రారంభం

ఖానాపూర్: పట్టణంలోని విద్యానగర్, బస్టాండ్ సమీపంలో వాసవి, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను శుక్రవారం ఎఫ్‌డీవో కోటేశ్వర్ ప్రారంభించారు. వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జితేందర్, కిషన్, లక్ష్మినారాయణ, సతీశ్, మానస, స్రవంతి, శ్వేత, పద్మజ, రాజేశ్, రాజేందర్, సుదర్శన్, మాధవి, గీతారాణి, వాసవి, సరిత, రాధిక, మహేందర్ తదితరులు ఉన్నారు.

సన్మానం

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా కేంద్రంలోని నర్సింగ్‌హోంలో ఇటీవల ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో రాష్ట్రంలోనే మూడో ర్యాంకు సాధించిన నిర్మల్‌కు చెందిన వైష్ణవిని డాక్టర్ రమేశ్‌రెడ్డి శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి ఆర్‌ఎంవో వేణుగోపాలకృష్ణ, విద్యార్థిని తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

‘వసతులు కల్పించడంలో విఫలం’

కుంటాల: పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు కనీస వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవార్ రామారావుపటేల్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కల్లూర్ గ్రామ శివారులో కొనసాగుతున్న ఉపాధి పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా తన వంతుగా ఉపాధి కూలీలకు అల్పాహారం అందించారు. ఎంపీపీ ఆప్క గజ్జారాంయాదవ్, వైస్ ఎంపీపీ మౌనిక, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ పటేల్, వెంగళరావు, రమణారావు, రఘుపటేల్, దత్తు, భూమన్న తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ పరిశీలన

లక్ష్మణచాంద: మండలంలోని మునిపెల్లి గ్రామంలో నర్సరీని శుక్రవారం జెడ్పీటీసీ రాజేశ్వర్ పరిశీలించారు. మొక్కలు ఎండిపోకుండా నీరు అందించా లని సిబ్బందికి సూచించారు. అనంతరం డ్రైడేలో పాల్గొన్నారు. ఎంపీడీవో మోహన్, సర్పంచ్ పద్మ తదితరులు ఉన్నారు.